విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
గురువారం 15 ఆగస్టు 2024
8 పేజీలు

వైసీపీకి భారీ షాక్

- మేయర్, డిప్యూటీ మేయర్‌తో సహా పలువురు టీడీపీ గూటికి
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దామచర్ల
- ఒంగోలు నగర కార్పొరేషన్‌లో 23కి పెరిగిన టీడీపీకి బలం
- ఒంగోలు నగర అభివృద్ధి కోసమే అంటున్న మేయర్, డిప్యూటీ మేయర్లు

విశాలాంధ్ర -ఒంగోలు :

ఒంగోలు నగరంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఒంగోలు నగర పోయే గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి)తో సహా పలువురు కార్పొరేటర్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. 50 డివిజన్ల పరిధిలో విస్తరించిన ఒంగోలు నగరంలో ప్రస్తుతం టీడీపీ బలం 23కు చేరింది. రెండు మూడు రోజుల్లో మిగిలిన వైసిపి కార్పొరేటర్లు కూడా టిడిపిలోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో దాదాపుగా ఒంగోలు కార్పొరేషన్ టిడిపి కైవసం చేసుకోనుంది. ఇప్పటివరకు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని నమ్ముకొని రాజకీయాలు నడుపుతున్న వైసిపి ఒంగోలు వైసిపి ఈ పరిణామంతో ఒక్కసారిగా కుదేలైంది. బాలినేని 2014 సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయిన తర్వాత ఒంగోలుకు పూర్తిస్థాయిలో దూరమయ్యారు. ఆయన నమ్ముకున్న కార్యకర్తలకు అండ లేకుండా పోయింది. దీంతో దిక్కుతోచని స్థితిలో వైసీపీ చేరుకుంది. నూతనంగా ఏర్పడిన ఒంగోలు కార్పొరేషన్కు తొలిమేయర్‌గా వైసీపీ తరఫున గంగాడ సుజాత ఎన్నికయ్యారు. ఆమె కాకుండా దాదాపు అందరూ కార్పొరేటర్లు రాజకీయాలకు కొత్తవారే. ఒంగోలును ఎంతో అభివృద్ధి చేద్దామని ఆశలతో రాజకీయరంగంలోకి ప్రవేశించినవారే. అయితే వారి ఆశలు పూర్తిస్థాయిలో నెరవేరకుండానే రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. 175కు 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసిన జగన్ 11 సీట్లకే పరిమితమయ్యారు. దీంతో కార్పొరేట్లకు ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. అందరూ ఉమ్మడిగా చర్చించుకుని టిడిపిలోకి చేరేందుకు సమయత్తమయ్యారు. అందులో భాగంగా గత కొద్ది రోజులుగా వరుసగా వైసిపి కార్పొరేట్లు క్యూ కట్టారు. ఇప్పటికీ ఒంగోలు నగరపాలక సంస్థలు టిడిపి బలం పుంజుకొని 23 కి చేరుకుంది. కేవలం మరో ముగ్గురు కార్పొరేటర్లు టిడిపిలోకి వస్తే ఒంగోలు కార్పొరేషన్ టిడిపి హస్తగతం అవుతుంది. టంగుటూరు మండలం, నాయుడుపాలెంలోని దామచర్ల స్వగృహంలో టిడిపిలోకి చేరిన నగర మేయర్, డిప్యూటీ మేయర్‌లో ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తాము తెలుగుదేశం పార్టీలోకి చేరినట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఒంగోలు నగరంలో శాశ్వత ప్రాతిపదికన చేపట్టను పనులు ఒకటి లేవన్నారు. ఎమ్మెల్యే దామచర్ల సహకారంతో ఒంగోలు నగరంలో ప్రతిరోజు మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, పోతురాజు కాలువ ఆధునీకరణ వంటి పనులు వేగంగా పూర్తవుతాయని ఆశిస్తున్నామన్నారు. టిడిపి కార్పొరేటర్లు కూడా తమకు సహకరించాలని కోరారు. దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ఒంగోలు నగరం అభివృద్ధి చెందాలంటే ఒంగోలు నగర పాలక సంస్థ కూడా తమ పార్టీ ఆధ్వర్యంలో ఉండాలని కోరు కున్నామన్నారు. అందుకు అనుకూలంగానే , మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారన్నారు. కేవలం రోజుల వ్యవధిలోనే ఒంగోలు కార్పొరేషన్ లో టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్, టిడిపి కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు

గుండెలనిండా దేశభక్తిని నింపుకుందాం..

ఒంగోలులో ఘనంగా హర్ ఘర్ తిరంగా

ఒంగోలులో పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గుండెల నిండా దేశభక్తిని నింపుకుందామంటూ 700 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో విద్యార్థులు చర్చి సెంటర్ నుండి కలెక్టరేట్, నెల్లూరు బస్టాండ్, రిమ్స్ హాస్పిటల్ మీదుగా మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఒంగోలు ఎమ్మెల్యే దాచమర్ల జనార్ధనరావు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పేస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్‌లు ప్రారంభించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నుండి మినీ స్టేడియం వరకు జాతీయ జెండాని ప్రదర్శిస్తూ ర్యాలీగా కొనసాగించారు.

2 లో

- విశాలాంధ్ర, ఒంగోలు

3 లో..
స్కూలు బస్సుకు తప్పిన పెను ప్రమాదం
ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు

పంట కాలువ మరమ్మతులకు నిధులు కేటాయించాలి
- ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి
4 లో..

కోటేశ్వరరావు సేవలు మరువలేనివి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

సీపీఐలో క్రియాశీలక కార్యకర్తగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉద్యమమే ఊపిరిగా తీర ప్రాంత ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి కామ్రేడ్ పులిగడ్డ కోటేశ్వరరావు అని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తన్నీరు సింగరకొండ అన్నారు. కూచినపూడిలో బుధవారం కోటేశ్వరరావు ఇంటి వద్ద సంతాప సభలో సీపీఐ నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు.

-విశాలాంధ్ర, రేపల్లె 2లో

పంద్రాగస్టు వేడుకలు సర్వం సిద్ధం

- జెండా ఎగురవేయనున్న మంత్రి గొట్టిపాటి
- పోలీస్ పేరేడ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తి
- ప్రదర్శనకు శకటాలు, స్టాల్స్ సిద్ధం

విశాలాంధ్ర - బాపట్ల :

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం వెనుక ఉన్న పెరేడ్ గ్రౌండ్‌లో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరగనున్న ఈ వేడుకల్లో రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, జేసీ సుబ్బారావు హాజరుకానున్నారు. మంత్రి గొట్టిపాటి జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. పేరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ వేడుకల నిర్వహణ జిల్లా ఎస్పీ తుషార్ డూడీ బుధవారం పరిశీలించి రిహార్సల్ నిర్వహించారు. సాయుధ బలగాల వందనం డాగ్ స్క్వాడ్ సెల్యూట్ ఎస్పీ పర్యవేక్షించారు. పంద్రాగష్టు వేడుకలకు మైదానంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంత్రి గొట్టిపాటి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జెండా ఎగరవేస్తారు. అదేవిధంగా వేడుకలకు హాజరైయ్యే ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, ప్రముఖులకు, ఉన్నతాధికారుల సౌఖర్యాలపై అధికారులు సమీక్షించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు పేరేడ్ మైదానాన్ని అన్నీ హంగులతో చూడ ముచ్చటగా ముస్తాబు చేశారు. పలు చోట్ల ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్తు దీపాలంకరణ చేయటంతో పండుగ వాతావరణం కనిపిస్తుంది.

- ప్రత్యేకంగా సిద్ధమైన శకటాలు

శకటాల ప్రదర్శనకు వహనాలను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. జిల్లా వ్యవసాయ, ఉపాధి హామి, వైద్య ఆరోగ్య శాఖ, విద్య, శిశు సంక్షేమ, మత్స్య శాఖ, గృహనిర్మాణ శాఖ ఇతర శాఖలు ప్రత్యేకంగా సిద్ధం చేశారు.

- ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాట్లు

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పేరేడ్ మైదానంలో ప్రత్యేకంగా సాధించిన వాటిపై స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, జిల్లా పౌర సరఫరాల శాఖ, డ్వామా, ప్రకృతి వ్యవసాయం, సోషల్ వేల్ఫేర్, ఎస్పీ సంక్షేమ శాఖ, వికలాంగుల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సమాచార శాఖతో పాటు దాదాపు 10 శాఖలు స్టాల్స్ ఏర్పాట్లు చేయనున్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మువ్వన్నెల జెండా మెరిసింది పీసీపల్లిలో తిరంగా మురిసింది స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాస్ లో భాగంగా బుధవారం జాతీయ జెండాల ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు. పీసీపల్లి బస్టాండ్ నుంచి బయలుదేరిన ర్యాలీ మండలంలోని నలుమూలల వీధుల్లో కొనసాగించారు ఈ ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి సందర్భముగా ఘననివాళి అర్పించి కేక్ కట్ చేసిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. పేదలపాలి పెన్నిధి అన్నదాత దర్శి మాజీ ఎమ్మెల్యే బుచ్చేపల్లి సుబ్బారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా చీమకుర్తి బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి కళ్యాణ మండపం దగ్గర ఏర్పాటు చేసినటువంటి బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైయస్సార్సీపి టౌన్ ప్రెసిడెంట్ క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, బండ్లమూడి మాజీ సర్పంచ్ యన్నం శేషి రెడ్డి, చీమకుర్తి మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, మరియు సూర్య గ్రానైట్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులకు కూడా టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలని ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ యర్రగొండపాలెం నియోజకవర్గ కన్వీనర్ గుమ్మా రాజయ్య బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో అక్షరాస్యతలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఉండటంతోనే ఆంధ్రప్రదేశ్ లో విద్యావ్యవస్థలో సమూల మార్పులు వస్తున్నవిషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి, విద్యా శాఖా మంత్రి, విద్యా శాఖ కమీషనర్, అన్నీ స్థాయిల విద్యా శాఖ అధికారులు జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది కృషిని గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలని కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు : దారపనేని

విశాలాంధ్ర-ఒంగోలు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వందేమాతరం అనే విప్లవ నినాదంతో ఎందరో మహనీయుల బలిదానాలతో, ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాలతో భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారన్నారు.

గుండెలనిండా దేశభక్తిని నింపుకుందాం..

విశాలాంధ్ర-ఒంగోలు : పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఒంగోలులో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గుండెల నిండా దేశభక్తిని నింపుకుందామంటూ 700 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో విద్యార్థులు చర్చి సెంటర్ నుండి కలెక్టరేట్, నెల్లూరు బస్టాండ్, రిమ్స్ హాస్పిటల్ మీదుగా మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పేస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్లు ప్రారంభించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నుండి మినీ స్టేడియం వరకు జాతీయ జెండాని ప్రదర్శిస్తూ ర్యాలీగా కొనసాగించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. చిన్న వయసు నుండే విద్యార్థులకు సామాజిక దృక్పథం పెంపొందేలా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులకు, జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో

బిజెపి ఒంగోలు అసెంబ్లీ పరిధిలోని ఒంగోలులో బిజెపి యువమోర్చా తలపెట్టిన హర్ ఘ ర్ తి రంగా మోటార్ సైకిల్ ర్యాలీ ఒంగోలు కర్నూలు రోడు ఫ్లైఓవర్ దగ్గర నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వీనర్ యోగ య్యయాదవ్ మాట్లాడుతూ ఆగస్టు 15 న 78 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాము కాని, దేశ విభజకు ముందు రోజు 14 ఆగస్టు 1947 లో జరిగిన మత హింస.రక్తపాతం.మహిళలపై జరిగిన అకృత్యాలు. చరిత్ర ఉన్నంతవరకు మర్చిపోలేము అన్నారు. ఆ ఒక్కరోజే దాదాపు 5 నుండి 10 లక్షలమంది హిందువులు వూస కోతకు గురి కావటమే కాకుండా వాళ్ళ ఆస్తులు దోసుకోవటము జరిగిందన్నారు. అసలు భారత దేశ విభజనే ఒక కుట్ర పూర్వకముగా జరిగిందన్నారు.

ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డిమాట్లాడుతూ గత నాలుగు రోజులుగా బిజెపి తరపున అనేక కార్యక్రమాలు చేపట్టామని రేపు జాతీయ నాయకుల విగ్రహాలు పరిశుభ్రపరిచి పూల మాలలు వేసి దేశానికి వారు చేసిన సేవలు స్మరించుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు దామోదర్. బాపట్ల ఇన్చార్జి కృష్ణారెడ్డి,మండలాధ్యక్షులు గుర్రం రంగనాథ్, తిరుమలశెట్టి శ్రీరాములు,రాయపాటి అజయ్. కాపూరి వాసు,సీతారామయ్య. నాయక్, బొద్దులూరి ఆంజనేయులు,తా నికొండసురేష్ యాదవ్, కటారి సుధాకర్ యాదవ్,విజయ్ మోడీ, ధనిశెట్టి రాము, లక్ష్మణ్,మహిళా నాయకురాలు విజయరావు,సత్యవతి ఇంకా అనేక మంది కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటేశ్వరరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - రేపల్లె : సీపీఐలో క్రియాశీలక కార్యకర్తగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉద్యమమే ఊపిరిగా తీర ప్రాంత ప్రజా సమస్యలపై ముఖ్యంగా పేద,బడుగు, బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ పట్ల నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ పులిగడ్డ కోటేశ్వరరావు అని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తన్నీరు సింగరకొండ అన్నారు.రేపల్లె నియోజకవర్గంలోని కూచినపూడి నామములో కామ్రేడ్ పులిగడ్డ కోటేశ్వరరావు ఇంటి వద్ద సింగరకొండ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, మేక రామ కోటేశ్వరరావు, కొరటాల సత్యనారాయణతో పాటు అనేక భూ పోరాటాలు స్వతంత్ర ఉద్యమాల్లో అలుపెరగని పోరాటం చేసి పేద కుటుంబాలకు అండగా ఉంటూ పార్టీ సేవలకు తన జీవితం అంకితం చేసిన మహా నాయకుడని కోటేశ్వరావు సేవలను కొనియాడారు. సీపీఐ పార్టీలో కోటేశ్వరావుకు తీర ప్రాంత ప్రజలు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో అండగా ఉంటూ పార్టీకి అంకిత భావంతో పనిచేసిన కోటేశ్వరరావు సేవలు తీర ప్రాంత ప్రజలు మర్చిపోరని సింగరకొండ ఆవేదన వ్యక్తం చేశారు.

బుధవారం కూచినపూడి గ్రామంలో పులిగడ్డ కోటేశ్వరరావు దశదిన కర్మ, సంతాప సభ కార్యక్రమంలో భాగంగా కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన కోటేశ్వరరావు మృతి సీపీఐకి తీరని లోటని సింగరకొండ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నంబూరు సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు దోమ రాజారెడ్డి,క్రాంతేటి నాగయ్య,పులిగడ్డ కోటేశ్వరరావు కుమారుడు పులిగడ్డ సత్యనారాయణ, కుటుంబ సభ్యులు, సీపీఐ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కవాతు ఘనంగా నిర్వహిద్దాం

ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : పంద్రాగస్టు కవాతు మరింత సుందరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నిర్వహించబోయే పరేడ్ రిహార్సల్‌ను బుధవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించారు.పరేడ్ రిహార్సల్‌ను ఎస్పీ స్వయంగా వీక్షించి, పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఏ.ఆర్ డి.ఎస్.పి ఎస్.చంద్రమోహన్ పరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ను పరిశీలించారు. పరేడ్ నిర్వహించే పోలీస్ సిబ్బందికి అధికారులకు పలుసూచనలు సూచించారు. జిల్లా పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బంది పతకాలు ఏ విధంగా అందుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది పరేడ్ రిహార్సల్ అద్భుతంగా నిర్వహించారన్నారు. గురువారం జరగబోయే పంద్రాగస్టు పరేడ్‌లో ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పాల్గొని,తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించి,మరింత సుందరంగా కవాతు నిర్వహించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి విచ్చేసే అతిథులకు, ప్రజా ప్రతినిధులకు,వీక్షించడానికి విచ్చేసే ప్రజలకు,విద్యార్థులకు ఏటువంటి అసౌకర్యం తలెత్తకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరేడ్ సందర్భంగా శాంతిభద్రతలను ఉల్లంఘించే చర్యలు ఏమాత్రం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చెయ్యాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్,ఏ.ఆర్.డి.ఎస్.పి ఎస్.చంద్రమోహన్,వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి,అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, పరేడ్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు సరిగమప సీజన్ -16

ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ఆడిషన్స్

విశాలాంధ్ర- ఒంగోలు: విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోందన్నారు. జీ తెలుగు సరిగమప తదుపరి సీజన్ కోసం ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకు ఈ శని, ఆదివారాల్లో మన నెల్లూరు తిరుపతి కర్నూల్లో ఆడిషన్లను నిర్వహిస్తాం దన్నారు. 15-30 సంవత్సరాల వయస్సుగల గాయనీ గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవచ్చన్నారు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయన్నారు. నెల్లూరులో ఆగస్ట్ 17న హోటల్ యశ్ పార్క్, శోధన్ నగర్, ఆర్టీసీ బస్టాండ్ పక్కన, ఆగస్టు 18న తిరుపతిలోని రేస్ ఇన్స్టిట్యూట్, కల్యాణ్ జ్యువెలరీ వెనుక, బాలాజీ కాలనీ, ఆగస్టు 19న కర్నూల్లోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్, సుంకేశుల రోడ్ నందు ఆడిషన్స్ జరగనున్నా యన్నారు. వివరాల కోసం 9154670067 నెంబర్పై సంప్రదించాలన్నారు. ఔత్సాహికులు ఆగస్ట్ 30 వరకు డిజిటల్ ఆడిషన్స్ ద్వారా కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చు కోవచ్చన్నారు. పాట పాడిన తమ వీడియోలను 9154670067 నెంబర్కు వాట్సాప్ లేదా ztsaregamapa@zee.com ఇమెయిల్ ద్వారా పంపవచ్చన్నారు.

నందిపాడు శ్రీనుకు నివాళులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ శ్రీనివాసరావు (నందిపాడు శ్రీను) దశదినకర్మ కార్యక్రమం వారి స్వగ్రామమైన మద్దిపాడు మండలం నందిపాడు గ్రామములో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లా డుతూ మండవశ్రీనివాసరావు సేవలను గుర్తు చేసుకున్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలను అయన ముందుండి నడిపించేవారు అన్నారు. అయన లేని లోటు పార్టీకి తీరని లోటని అన్నారు

అట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ-రాచర్ల : చంపుతానని బెదిరించిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశామని రాచర్ల ఏఎస్ఐ వై ఆదిశేషయ్య బుధవారం తెలిపారు ఆకవీడు గ్రామానికి చెందిన గొల్ల అమర్నాథ్ అనే వ్యక్తి ఆకవీడులోని వైన్ షాపులో సేల్స్ మెన్గా పనిచేస్తున్నాడు. అదే షాపులో నైట్ వాచ్మెన్గా పనిచేస్తున్న మీనిగె వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అకారణంగా తప్ప తాగి వచ్చి తనను కులం పేరుతో దూషించి చంపుతానని బెదిరించాడని అమర్నాథ్ ఫిర్యాదు చేయడంతో అతని ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్లు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఏఎస్ఐ తెలిపారు.

స్కూలు బస్సుకు తప్పిన పెను ప్రమాదం

ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వెలిగండ్ల మండలం మొగల్లూరు పల్లి వద్ద స్కూలు బస్సుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ప్రతిరోజు కాలేజీ విద్యార్థుల కోసం ఉదయం 8 గంటలకు సిఎస్పురం మండలం గోగులపల్లి నుండి వెలిగండ్ల మండలంలోని కొట్లాలపల్లి, మరపగుంట్ల నాగిరెడ్డిపల్లి నుండి మండల కేంద్రమైన వెల్లిగండ్ల మీదుగా కనిగిరి కి విద్యార్థిని, విద్యార్థులు దాదాపు 100 మందికి పైగా ప్రతిరోజు ప్రయాణిస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం వెలిగండ్ల మండలం మొగులూరు పల్లి దగ్గర ఎదురుగా వస్తున్న ట్రాక్టరుకు సైడ్ ఇవ్వడానికి రోడ్డు మార్జిన్ దిగటంతో మార్జిన్ లోకి బస్సు ఏదమ వైపున ఉన్న టైర్లు పూర్తిగా దిగబడి ప్రక్కకు ఒరి గిపోయింది. వెంటనే డ్రైవరు చాకచక్యంతో బ్రేకు వేసి బస్సును నిలిపి వేశాడు. మార్జిన్ పక్కనే దాదాపు 7 అడుగుల గుంత ఉంది. బస్సు పక్కకు ఒరిగి ఆగిపోవడంతో బస్సు లోపల ఉన్న విద్యార్థులు కేకలు వేసి ఆహాకారాలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బస్సు డ్రైవరు చాకచక్యంతో నిలిపి వేయకపోతే పక్కనే 7అడుగుల గుంతలో పడి చాలా ప్రమాదం జరిగేదని అక్కడ ఉన్న గ్రామస్తులు విద్యార్థులు తెలిపారు. ఇటీవల కాలంలో తారు రోడ్డు మీద కొత్తగా ఒక లేయరు మార్జిన్కు కొత్త మట్టి వేయడంతో వర్షానికి మార్జిన్ బాగా కుంగి దిగబడిపోయింది. ఏది ఏమైనా దాదాపు 100 మంది విద్యార్థులు ఈ పెను ప్రమాదం నుండి బయటపడ్డారు.

వృద్ధుడికి శాశ్వత పింఛను అందజేస్తాం

అమ్మ ఫౌండేషన్

విశాలాంధ్ర-కొమరోలు : రాజుపాలెం గ్రామంలో నివసించే వృద్ధుడు ఓబయ్య (70)కు ఎవరు ఎవ్వరూ లేరు భార్య చనిపోయింది. పిల్లలు వదిలేసి వెళ్ళిపోవటంతో జీవనం కోసం పొరుగూరు నుంచి రాజుపాలెం గ్రామానికి వచ్చారు. గ్రామస్తులపై ఆధారపడుతూ సరైన వసతిలేని పక్షంలో అనారోగ్యంతో గ్రామప్రజలు పెట్టింది తింటూ జీవనం సాగిస్తున్నారు. వృద్ధుడు తలదాచుకోటానికి నివాసం అనేది లేదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఏమి లేవు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయసహకారాలు లేవన్న విషయాన్ని గమనించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వృద్ధుడు బ్రతికి ఉన్నంతవరకు శాశ్వత పింఛను అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ తరపున అందిస్తామని గ్రామస్తుల సమక్షంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆగష్టు నెల పింఛన్ అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యులు కె.విజయరామరాజు కుమార్తె లౌచిత విద్వత్ సాయి పుట్టిన రోజు సందర్భంగా వృద్ధుడికి పింఛను అందచేయాలని టీం సభ్యుడు అయినటువంటి నేరెళ్ళ రాజేష్కు నగదు అందచేశారు. రాజేష్ వృద్ధుడు ఉండే ప్రదేశానికి వెళ్ళి ఫింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

1న సిద్ధార్థ కరాటే అకాడమీ వార్షికోత్సవం

● ఎమ్మెల్యేచే వాల్పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : సిద్దార్థ కరాటే అకాడమీ 42వ వార్షికోత్సవం సందర్భంగా ఒంగోలు నందు సెప్టెంబర్ 1వ తేదీన జరిగే అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్షిప్ పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు తన నివాసంలో ఆవిష్కరించారు. జనార్ధన్ మాట్లాడుతూ 42సంవత్సరాల నుండి కరాటే అకాడమీ నిర్వహించటం అభినందనీయం అని అన్నారు. క్రీడా పోటీలకు తనవంతు సాకారం ఎప్పుడూ ఉంటుంది అని, ఈ పోటీలను ఒంగోలు నగర ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. అకాడమీ నిర్వాహకులు నల్లూరి మోహనరావు మాట్లాడుతూ దాదాపు 800మందికి పైగా కరాటే క్రీడాకారులు పాల్గొంటున్నారని, ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో , 62శాఖల ద్వారా నిత్యం వందలాదిమంది శిక్షణ పొందుతున్నారని, ఈ పోటీలు సెప్టెంబర్ 1వ తేదీన ఒంగోలు కర్నూలు రోడ్డు మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరుగుతాయని, ఈ పోటీలలో పాల్గొనే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యం కలదు అని తెలిపారు. విజేతలైన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ కరాటే అకాడమీ చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ, అకాడమీ ప్రతినిధులు మండవ సుబ్బారావు, మారెళ్ళ సుబ్బారావు, దుగ్గినేని వెంకటరావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలును పరిశీలించిన సివిల్ జడ్జి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జ్, ఒంగోలు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ శ్యాంబాబు సందర్శించారు. విచారణ ఖైదీలను వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బెయిల్ అప్లికేషన్ వేసుకొనే హక్కు ఉందన్నారు. సబ్ జైల్లో వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసులను వాదించటానికై ఉచితముగా న్యాయవాదిని పొందవచ్చునని, దానికి సంబంధించి సంబంధిత మండల లీగల్ సర్వీసెస్ కమిటీకి అర్జీ సమర్పించుకోవాలని తెలియజేశారు.న్యాయం మూర్తులు గాని లీగల్ ఎయిడ్ న్యాయవాదిని గాని సబ్ జైల్ ను సందర్శించినప్పుడు వారికి తమ సమస్యలను తెలుసు కోవచ్చని తెలియజేశారు. సందర్శన సమయంలో 14 మంది మగ విచారణ ఖైదీలు మరియు 4గురు ఆడ విచారణ ఖైదీలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరి ండెంట్ యు.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సిహెచ్ పోలయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదనరావు మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్, సెక్రటరీలకు ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ సెక్రటరీలు మరియు గ్రేడ్ వన్ నుండి గ్రేడ్ 5 వరకు పంచాయతీ సర్పంచులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు రోజు శిక్షణా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ విధులు నిర్వహణ, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ పొడి చెత్త కంపోస్టు పెరుగు తయారీ అమ్మకం పై, మరియు వీధిలైట్లపై శిక్షణ ఇవ్వడం జరిగింది. గ్రామ అభివృద్ధి ప్రణాళికలు జిపిడిపి ప్రణాళికలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పొందిన టీఓటిలు వీరికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి, దోర్నాల పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, మరియు మండల స్థాయి అధికారులు, సెక్రటరీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాలలోని స్థానిక బీసీ కాలనీలో యాంటీ లార్వా కార్యక్రమంలో భాగంగా వైద్య సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్ మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ నీటి నీటి నిలువ ఉన్న తొట్లను, డ్రమ్ములను ఖాళీ చేశారు. అనంతరం నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఏబేట్ ద్రావణాన్ని పిచ్చి కారి చేశారు, స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు వైద్య సిబ్బంది తెలియ చేశారు, ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండేటట్లు చూసుకోవాలని ఉన్నట్లయితే దోమలు వ్యాపించి అనేక జబ్బులకు కారణం అవుతాయని తెలియజేశారు, ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలియజేశారు తద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధులను అరికట్టేందుకు వీలుంటుందని మరి ముఖ్యంగా మలేరియాను డెంగ్యూను వ్యాధులను నిర్మూలించ ేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బీసీ కాలనీ మహిళలకు పిల్లలకు పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అంగన్వాడి కేంద్రం సెంటర్ కోడ్ 412 సందర్శించి ఆహార పదార్థాలను, నీటిని పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్త పి, మల్లేశ్వరి దేవికి తగు సూచనలు సలహాలు వైద్య సిబ్బంది తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్,మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు సుకన్య, రాణి, అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

ADDANKI MUNICIPALITY

E-Procurement Tender Notice

S. No.	Tender Notice No	Name of the Work	Estimate Amount (Rs.in Lakhs)
1	04/NIT/2024-25 to 07/NIT/2024-25	Addanki Municipality- De-Siltation of Drains and Filling of Gravel	33.50

Download Start Date & Time : 14/08/2024 5.00 PM
Download End Date & Time : 19/08/2024 12.00 PM
Receipts of Bids end Date & Time : 19/08/2024 4.00 PM
PQ Stage Opening Date & Time : 19/08/2024 4.01 PM

For further details visit **"www.eprocurement.gov.in"**
Contact Phone No: 6303389234

Commissioner,
Addanki Municipality

100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

విశాలాంధ్ర-దొనకొండ: స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరుతూ బుధవారం జడ్పీ విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో స్థానిక రైల్వే స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చి మానవ హారంగా నిలుచున్నారు. తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ వసంతరావు నాయక్, ఎంఈఓలు సాంభశివరావు, అమీర్‌బాషా, ఎస్ఐ సంపత్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ స్వాంత్ర్య సమర యోధుల త్యాగ ఫలమే నేటి మన స్వేచ్ఛా భారతమన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ భక్తిని చాటుదామంటూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. జడ్పీ విద్యార్థులు జెండా చేత పట్టి పలు విన్యాసాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పలు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-దొనకొండ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలంటూ డిఎంహెచ్ఓ సురేష్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. ల్యాబ్ వసతి, మందులు, వెంటిలేటర్లు, రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. సకాలంలో విధులకు హాజరవుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, వర్షా కాలంలో ఇంటి ఆవరణలో నిల్వ నీరు లేకుండా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు కె.సునీత, సిబ్బంది ఉన్నారు.

ఫిజియోథెరపీ వైద్యంతో దివ్యాంగుల్లో మార్పు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : స్థానిక ఎమ్మార్సీ భవనం నందు బుధవారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును సామ్యూల్ జాన్, ఎంఈఓ-2 ఇందిరా ప్రసాద్ సందర్శించారు. మండలంలోని పాఠశాలలలో గల దివ్యాంగ విద్యార్థులకు తప్పనిసరిగా ఫిజియోథెరపీ వైద్య పరీక్షలు చేయించాలని వారు తెలియజేశారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన 10 మంది దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ వి అంకారావు వైద్య పరీక్షలు నిర్వహించారు. క్రమం తప్పకుండా ఇంటి వద్ద చేయవలసిన పద్ధతులను వారి తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సిపి సుబ్బారెడ్డి ఎం ఐ ఎస్ సత్యం మరియు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎంపీడీవో కార్యాలయ ఏవో అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నేటి స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా బుధవారం హర్ ఘర్ తిరంగాపై, మూడు రంగుల జెండాలు పట్టుకొని మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంట కాలువ మరమ్మతులకు నిధులు కేటాయించాలి

ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : పంట కాలువ మరమ్మతులకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి డిమాండ్ చేశారు. త్రిపురాంతకం మండలంలోని మిరియంపల్లి, ముడివేముల మెజర్లను రైతుసంఘం బృందం బుధవారం పరిశీలించింది. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ వరద జలాలు ప్రాజెక్టులలో పుష్కలంగా వున్న వాటికి రైతులకు చేర్చడంలో అధికారులు, నాయకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. గత ప్రభుత్వంలో పంట కాల్వల్లో చిల్ల చెట్లు మట్టి పేరుకుపోయి నీరు పంట పొలాలకు చేరడం కష్టం అయింది. కాలువలో పూడికలు, చెట్ల తొలగింపు చేయడానికి ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. దీనితో రైతులు వేసిన పంటలకు కనీసం నీరు అందలేదు అన్నారు. ఇవాళ ఎంతో దయనీయ పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటోందని వీరారెడ్డి అన్నారు. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు ప్రస్తుత రైతుల పరిస్థితి ఉందన్నారు. ప్రాజెక్టులలో నిండు కుండలా తొనికిస లడుతుంటే నీటిని రైతుల పంటకు చేర్చడంలో విఫలం అయ్యారన్నారు. కొన్ని ప్రాంతాల్లో సాగు కాల్వలలో చెట్లు, పూడిక మట్టి తొలగించిక, లాకులు పూర్తిగా తుప్పు పట్టి పాడై పోయాయి. త్రిపురాంతకం మండలంలో మూడి వేముల, మిరియంపల్లి మెజర్లు కేవలం పేరుకు మాత్రమే ఆ పూరి పేర్లని ఆ గ్రామాలకు నీరు చేరిన ఆనవాలు లేవని అన్నారు. ప్రకాశం జిల్లాలో దర్శి, అద్దంకి, సంతనూత పాడు నియోజక వర్గాలలో కూడా ఇలాంటి దయనీయ పరిస్థితి రైతులు ఎదుర్కొంటు న్నారు అన్నారు. ఇప్పటికన్ అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకొని మేజర్, పంట కాలువలకు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకాశం జిల్లా మంత్రి అయిన వీరాంజనేయ స్వామి ప్రకాశం జిల్లాలో రైతుల కష్టాల గురించి అధిష్టానానికి తెలియచేసి రైతు సమస్యలు తీరేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్,రైతు సంఘం నియోజక వర్గ కార్యదర్శి బాణాల రామయ్య,మరికొందరు రైతు సంఘ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ప్రభుత్వం ఇచ్చే నిధులతో పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కృషి చేయాలని, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలపైగత రెండు రోజుల నుంచి జరుగు తున్న శిక్షణ తరగతుల్లో, భాగంగా బుధవారం ముగింపు రోజున పాల్గొని మాట్లాడారు. ట్రైనర్ హనోక్ మాట్లాడుతూ రానున్న సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లు ఎంత నిధులు దేనికి ఖర్చు పెట్టాలో ముందుగా లు ప్రణాళికలను సిద్ధం సిద్ధం చేసుకుని ఈ మూడు రోజులు జరిగిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో ఎస్ కే అబ్దుల్ రహీం, ఇన్చార్జి యుఆర్డి పి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు

- అంకితభావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు
- సీఐ రామనాయక్ వీడ్కోలు సభలో కనిగిరి డీఎస్పీ రామరాజు

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వ ఉద్యోగం ఏదైనప్పటికీ ఉద్యోగులకు బదిలీలు తప్పవని కనిగిరి డి.ఎస్.పి రామరాజు అన్నారు. సీఐ రామనాయక్ గుంటూరు జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం రాత్రి స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మాజీ సర్పంచ్ డివి మనోహర్ అధ్యక్షతన పౌర సన్మానం, వీడ్కోలు సభ ఘనముగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కనిగిరి డిఎస్పి రామరాజు మాట్లాడుతూ ఉద్యోగులు అంకితభావంతో వృత్తి ధర్మాన్ని విధి నిర్వహణలో కాపాడినప్పుడు బదిలీ పై ఎక్కడికి వెళ్ళినా ప్రజల నుండి గౌరవ మర్యాదలు ఆదరాభిమానాలు లభిస్తాయన్నారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పామూరు, సి ఎస్ పురం సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయల్ల నారాయణరెడ్డి, మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, ఒంగోలు చిట్టిబాబు, కొమ్మలపాటి మాల్యాద్రి తదితరులు మాట్లాడుతూ రామ నాయక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తక్కువ కాలం పామూరులో పనిచేసినప్పటికీ ఎక్కువ ప్రేమాభిమానాలు పొందారని, సర్కిల్ కార్యాలయానికి పనిమీద వెళ్లిన వారికి చిరునవ్వుతో పలకరిస్తూ ఎవరి మనస్సులను నొప్పించకుండా పంపేవారని ఆయన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత రామనాయక్ మాట్లాడుతూ ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు పూర్తిగా సహకరించడం, పై అధికారుల సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది సహకారముతో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ప్రశాంతంగా 2024 ఎన్నికలను సమర్థవంతముగా నిర్వహించ కలిగామన్నారు. శాంతి భద్రతలు పటిష్టపరుచుటకు ప్రజల ఇచ్చిన సహకారం మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, ఇరి కోటిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ బాషా, షేక్ నాయబ్ రసూల్, షేక్ కాజా రహమతుల్లా, పిడుగు శ్రీను, పాలపర్తి రమణయ్య,నీరికట్టు నాయిబ్ రసూల్, నర్సింగ్ సాంబయ్య, మోబీన మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులు, కార్యదర్శుల సమన్వయంతో గ్రామాలు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్పంచుల, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ ముగింపు సమావేశం జరిగింది ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్, రామచంద్ర రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా తీర్చే విధంగా ఉండాలన్నారు గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈ మూడు రోజుల శిక్షణ సమయంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి హెచ్, రామచంద్రరావు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్ మండల పరిషత్ సిబ్బంది మండల పర్యవేక్షణ అధికారి మహబూబ్ బాషా, సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర - అద్దంకి : రక్తహీనతతో బాధపడుతున్న అద్దంకి పట్టణం నర్రావారిపాలెంకు చెందిన చాటికొండ మధుసూదనరావుకి రక్తం అవసరమని వైద్యులు అడగగా రోగి బంధువులు బుధవారం రోటరీ క్లబ్ కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావుని సంప్రదించగా మేదరమెట్ల గ్రామానికి చెందిన దేవరకొండ రాజా ఓ పాజిటివ్ రక్త దానం చేశారు. రోటరీ అధ్యక్షులు సప్పిడి వీరయ్య,పూర్వ అధ్యక్షులు చింది మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అద్దంకిలో ఇప్పటివరకు 424 మందికి రక్తదానం చేసినట్లు రోటరీ కార్యదర్శి మురళి సుధాకర్‌రావు తెలిపారు.

ఎంపీడీవోగా నేతాజీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం ఎంపీడీఓగా కే నేతాజీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా చీరాల నుండి కర్లపాలెం బదిలీపై వెళ్లారు. ఎన్నికల తరువాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చీరాల మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది, తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థులు చదువుతోపాటు సుప్రీంకోర్టు, హైకోర్టు అమలు చేస్తున్న చట్టాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వ రరావు,ఆర్. శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్,న్యాయవాది జి.కుమార్ బాబులు అన్నారు.పట్టణంలోని బాలికల ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులకు బుధవారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. విద్యార్థులులకు మారిన చట్టాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ఉచిత న్యాయ విజ్ఞాన శిబిరంలో హాస్టల్ వార్డెన్ పద్మావతి,హాస్టల్ వార్డెన్ల డైరెక్టర్ పి.శివశంకర్ ప్రసాద్, విద్యార్థులు, కోర్టు అధికారి ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా శివపార్వతీ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - రేపల్లె : సాధారణ బదిలీల్లో భాగంగా రేపల్లె మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.శివపార్వతీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా వీరులపాడు మండలం నుండి బదిలీపై రేపల్లెకు వచ్చారు.గతంలో ఎన్నికల సమయంలో కొంతకాలం ఎంపీడీవోగా శివపార్వతి రేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఎన్నికల సమయంలో బదిలీపై కృష్ణాజిల్లా వెళ్లారు.ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, మర్యాదపూర్వకంగా కలిసి ఎంపీడీవోను అభినందించారు.ఎంపీడీవో శివ పార్వతి మాట్లాడుతూ రేపల్లె మండలంలో అన్ని గ్రామపంచాయతీలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు.

'మిషన్ వాత్సల్య'చట్టబద్ధంగా అమలు చేయాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని చట్టబద్ధంగా అమలు పరచాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.సిడబ్ల్యుసి మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన నిర్వహించారు. జువెనల్ జస్టిస్ చట్టం పక్కాగా అమలు చేస్తేనే చిన్నారులకు ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.నిరాశ్రయులైన చిన్నారులు, అనాధ బాలలు,సమస్యలతో ఇబ్బందులు పడుతున్న చిన్నారుల సంక్షేమ కోసం కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద వితంతు పిల్లలు,అనాధలు, విడాకులు పొందిన స్త్రీ పిల్లలు, నిరాదరణకు గురైన వారంతా అర్హులేనన్నారు.ప్రతినెల 4,000 పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.318 మందికి ఈ పథకం కింద లబ్ది చేకూర్చడానికి అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం 493 దరఖాస్తు వచ్చాయన్నారు. నిబంధన మేరకు వాటిని పునః పరిశీలించాలన్నారు.చిన్నారుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72వేలు, పట్టణ ప్రాంతాలలో రూ.96వేలు ఉన్న వారంతా అర్హులని చెప్పారు.జెవిలి చట్టం కింద దరఖాస్తులను పరిశీలించిన తదుపరి అర్హత పొందిన వివరాలను నివేదించాలన్నారు. చిన్నారులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.బాలల సంక్షేమ మండలి పనితీరుపై ఆరా తీశారు.ఈ సమావేశంలో మహిళ సంక్షేమ శాఖ పీడీ ఉమా,(సిడబ్ల్యూ సి) బాలల సంక్షేమ మండలి) ఛైర్మన్ ప్రమీల,సభ్యురాలు దుర్గ భవాని, డిసిపిఓ పురుషోత్తం, పిఓ స్వప్నప్రియ పాల్గొన్నారు.

మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్‌కు సత్కారం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిర్మల్ కుమార్‌ను మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులతో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి కనిషనర్‌కి శుభాకాంక్షలు తెలిపారు.అవినీతి రహిత బాపట్లగా తయారు చేయుటకు స్థానిక ఎమ్మెల్యేకు తోడుగా నిబద్ధతతో కూడిన క్రమ శిక్షణ కలిగిన అధికారిగా మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్‌గా రావటం శుభసూచకం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు అవినీతి రహిత బాపట్లగా తయారు చేయుటకు కంకణం కట్టుకొని పని చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు తోడుగా ఉద్యోగ బాధ్యతల పట్ల నిబద్ధత కలిగిన ఒక మంచి అధికారి బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా రావటం బాపట్ల ప్రజల అదృష్టం అని కొనియాడారు. మున్సిపాలిటీలో ఉన్న మాజీ సైనికులకు సంబందించిన హౌస్ టాక్స్ ఎగ్జంప్షన్ సంబంధిత సమస్యల గురించి తెలిపిన వెంటనే కమిషనర్ సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కు మాజీ సైనికులు ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషరెడ్డి,ఉమ్మడి గుంటూ రు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు,సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు,అబ్దుల్ రజాక్, కె.రాజేష్ నాయుడు,పసుపులేటి ప్రసాద్,కె. ఆంజనే యులు, బసివి రెడ్డి,రుక్మధర రావు, శ్రీనివాస రెడ్డి,డి.వెంకటేశ్వర్లు,మున్నం కోటేశ్వర రెడ్డి, పీత సారథి తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ హింసకాండపై ర్యాలీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసకాండను ముక్తకంఠంతో దేశ ప్రజలందరూ ఖండించాలని హిందూ సంఘాల ఐక్యవేదిక చెరుకుపల్లి విభాగం పిలుపునిచ్చింది.ఈ మేరకు మండలంలోని హైందవ సంఘ నాయకులందరూ బుధవారం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాంపల్లి జగన్నాథ శాస్త్రి మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హైందవ సోదరులను మహిళలను హింసించి చంపి పైశాచికానందం పొందుతున్న మత వ్యతిరేక శక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. బతుకుతెరువు కోసం బంగ్లాదేశ్‌కి వెళ్లిన హిందువులను మతపిచ్చితో హోమం సృష్టిస్తున్న దుర్మార్గులను వెంటనే శిక్షించాలన్నారు. బంగ్లాదేశ్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ జెండాలు చేత భూని హైందవ సంఘ నాయకులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య వేదిక హైందవ ధర్మ రక్షణ సమితి సమరత సేవా సమితి తదితర హిందూ సంఘాల నాయకులు బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక హర్షిని డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సమీపంలోని స్థానికులకు బుధవారం 100 జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ఎంతోమంది వీరుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్రమని దానిని మనం రక్షించుకోవాలన్నారు.పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ ఒడిదుడుకులు పడుతూ తప్పటడుగులు వేస్తున్నాయని భారతదేశం ఒక్కటే ప్రజాస్వామ్య యుతంగా పురోగమిస్తూ ముందుకు పోతున్నదని పేర్కొన్నారు జెండా ప్రాముఖ్యతను గురించి వివరించారు.ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు రోటరీ పూర్వ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసరావు,చిన్ని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానసిక రోగులకు న్యాయ సేవాధికార సంస్థ తోడ్పాటు

విశాలాంధ్ర - అద్దంకి : మానసిక వైకల్యం కలవారికి న్యాయపరమైన తోడ్పాటును అద్దంకి న్యాయ సేవాధికార సంస్థ తోడుగా అండగా ఉంటుందని న్యాయవాది మహమ్మద్ రఫీ తెలిపారు.బుధవారం స్థానిక సత్రం బడి ఆవరణలో భవిత కేంద్రంలో మండల న్యాయ సేవాధికార సంస్థ అద్దంకి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇట్టా రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ బూదాటి సుధాకర్ రావు మాట్లాడుతూ భవిత కేంద్రంలోని మానసిక ఎదుగుదల లేని పిల్లలకు చట్టాలలో న్యాయపరంగా ఎన్నో వె సులుబాటులు ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టి ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు పాలపర్తి వాన విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నిజాంపట్నం మండలం బొర్రావారిపాలెం గ్రామానికి చెందిన పలగాని గోపి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ భీమా ద్వారా రెండు లక్షల రూపాయలు గోపి కుటుంబసభ్యులకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టిడిపి మండల అధ్యక్షులు వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

ఆరోగ్య పరిరక్షకులు సందర్శన

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : మండలంలోని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సంగుపాలెం కోడూరు గ్రామానికి జిల్లా మలేరియా కార్యాలయ ఆరోగ్య పరిరక్షకులు యూసఫ్ షకీల్,జూగుంట రాంబాబులు సందర్శించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్నా వర్షాలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో జ్వరాలు,అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తో భాగంగా స్థానిక ఆరోగ్య హెల్త్ సూపర్‌వైజర్,కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు సహకారంతో ఇంటింటికీ జ్వరాల సర్వే నిర్వహించారు.ఎబేట్ట ద్రావణంతో స్టాక్ సొల్యూషన్ తయారు చేసుకుని దోమల యొక్క గ్రుడ్లు,లార్వాలు వృద్ధిచెందే ప్రదేశాలలో,పిచికారి చేశారు.దోమ యొక్క లార్వా కోసం నీటి నిల్వ ఉన్న ప్రదేశాలలో పి.డీ.పి వర్క్ నిర్వహించారు.పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం ఫ్రైడే అని డ్రై డేగా పాటించాలన్నారు.గ్రామంలో ఏ విధమైన దోమకాట వలన కలిగే వ్యాధులు డెంగ్యూ,చికెన్ గునియా బోదకాలు మెదడువాపు,మలేరియా, వ్యాధులు రాకుండా, దోమకాటు నుండి దక్షణ పొందుటకు దోమతెలను ఉపయోగించుట ఆహారంపై ఈగల వాడకుండా మూతలు ఉంచుకొనుట వంటి జాగ్రత్తలు పాటించి, అదేవిధంగా గ్రామంలో ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే స్థానికంగా ఉన్న ఆశా కార్యకర్తను సంప్రదించి రక్త పరీక్షలు జరిపించుకొని ఉచితంగా మందులు వైద్య సేవలు పొందాలని గ్రామ ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య హెల్త్ సూపర్‌వైజర్ ,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పట్టణ సీఐ అహ్మద్ జాని పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నారాయణ స్కూల్లో క్యాబినెట్ ఇన్ స్టాలేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత స్థాయికి ఎదగ తారని విద్యార్థులకి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్ భాగ్యరాణి,కోఆర్డినేటర్స్ బేబీ రాణి, ప్రతిభా, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నగరం ఎస్సైగా భార్గవ్

విశాలాంధ్ర - బాపట్ల : రేపల్లె నియోజకవర్గం నగరం ఎస్సైగా బండ్ల భార్గవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి కట్టడి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజానీకం పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బండ్ల భార్గవ్ ను స్టేషన్ సిబ్బంది స్వాగతించారు.

జాతీయ రహదారిపై జాతీయ జెండాతో ర్యాలీ

విశాలాంధ్ర - కర్లపాలెం : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కర్లపాలెం విద్యార్థులు 250 అడుగుల జాతీయ జెండాతో కర్లపాలెంలో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవి హైస్కూల్ డైరెక్టర్ పీవీ సురేష్ మాట్లాడుతూ విద్యతో పాటు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రధానమంత్రి మోడీ చెప్పిన విధంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాగా ఎగరవేయాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం యువత మాదకద్రవ్యాలకు బానిసలు అవ్వటం యావత్ భారత అవన్నీ కలచివేస్తుంది అన్నారు. ప్రాణాంతకమైన మాదకద్రవ్యాలకు బానిసలై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లలకు మాదగ్రద్రవ్యాలు చెడు వ్యసనాల పట్ల అవగాహన కల్పిస్తూ తమ పిల్లల కదలికలను గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వి చక్రవర్తి, మస్తాన్, లత, రిజ్వాన, ప్రేమావతి, దేవి తదితరులున్నారు.

ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - చీరాల : 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికీ చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్ఆర్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌లు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి పోరాడారని, వారందరినీ ఈ సందర్భంగా స్మరించుకుందామన్నారు. మహానుభావుల త్యాగాల పునాదులపైనే మన దేశ నిర్మాణం సాగిందన్నారు.వీరందర్నీ స్మరించుకుంటూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలోనూ నింపుకొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కృషి చేద్దామన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి - సీఐ వై రామారావు

విశాలాంధ్ర-దర్శి : వాహనదారులు నిబంధనల మేరకు వాహనాలు నడపాలని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని దర్శి సిఐ వై రామారావు అన్నారు. స్థానిక గడియార సమస్యలు వాహనాల తనిఖీ చేపట్టారు నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేశారు. వాహన దారులకు అవగాహన కలిపించారు. వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్ లు తప్పనిసరిగా వాహనాదరుల వద్ద ఉండాలని చూచించరు అయన వెంట ఎస్సై సుమన్ సిబ్బంది ఉన్నారు.

గులాబీ రంగు పురుగును నివారించుకోవాలి

సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్‌రావు

విశాలాంధ్ర - పర్చూరు : పత్తి పంటలో గులాబీ రంగు పురుగును సమర్థవంతంగా నివారించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు, నాగువైరు మోహన్‌రావు రైతులకు తెలిపారు.మండలంలోని గొల్లపూడి గ్రామంలోని ప్రతి పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు మోహనరావు సందర్శించి, రైతులకు ప్రత్తిలో వచ్చే గులాబీ రంగు పురుగును తొలి దశలోనే,పూత దశలోనే నివారించు కావాలని తెలిపారు.పురుగు గుడ్డు దశలో వేపగింజల కసాయాన్ని కానీ,ప్రొఫ్నోఫాను లీటరు నీటికి రెండు ఎంఎల్‌ను పిచికారి చేసి పురుగు గుడ్డు దశ,లార్వా దశలోనే నివారించు కోవాలి రైతులకు అవగాహన కలిగించారు.ఏకరానికి 6 లింగాకర్షక బట్టలు పెట్టుకొని పురుగు ఉధృతని తెలుసుకోవాలని,రసం పీల్చు పురుగుల నివారణకు ప్రతి కాండంకు మందు పుయాలని, ఇమిడాక్లోప్రిడ్ మందును కూడా కాండానికి పూసి రసం పీల్చు పురుగులను నివారణ చేయవచ్చునని ఏడిఏ మోహన్ రావు తెలిపారు.

జాతీయ పతాకంతో ర్యాలీ

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలం మేదరమెట్లలో బుధవారం రాధాస్ గీతం హై స్కూల్ వారు స్కూల్ విద్యార్థులతో గ్రామ ప్రధాన కూడళ్లలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందంటే ఎందరో మహానుభావులు త్యాగాలు మనం గుర్తు చేసుకోవాల్సిన విలువైన సమయాన్ని విద్యార్థులు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాలను రెపరెపలాడించే విధంగా దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధానాన్ని కొనసాగించే విధంగా పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు.ర్యాలీలో స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల వేషధారణలో విద్యార్థిని విద్యార్థులు పలువురికి స్ఫూర్తిగా నిలిపే ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యంతో పాటు విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దర్శి డిఎస్పీగా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-దర్శి : దర్శి పోలీస్ సబ్ డివిజన్ అధికారిగా లక్ష్మీనారాయణ నూతన బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. సిఐలు ఎస్ఐలు సిబ్బంది డీఎస్పీ లక్ష్మీనారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ దర్శి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో క్రైమ్ రేట్‌ను పరిశీలించి శాంతి భద్రతలను కాపాడతానని చెప్పారు. దర్శి సిఐ వై రామారావు పలువురు పోలీసు పాల్గొన్నారు.

నరసింహ స్వామి భూములు కౌలు వేలం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయకొండలో వెలసియున్న వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ భూములను ఈనెల 17 ,19 తారీకుల్లో కౌలు వేలం పాట నిర్వహించబడునని దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణవేణి ఒక ప్రకటన విడుదల చేశారు. స్వామి భక్తి ఆస్తుల వివరాలు తెలిపి కౌలుదారులను పాటకు రావాలని కోరారు. కౌలు వేలంపూట దేవస్థానంలోనే జరుగునని తెలిపారు.

సబ్ జైలును న్యాయమూర్తి శ్యాంబాబు తనిఖీ

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని సబ్ జైలు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే.శ్యాంబాబు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఖైదీలకు సబ్ జైల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ప్రధానంగా వంట గదులు వంట సామాగ్రిని వంటకు వినియోగించే ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం సబ్ జైలు పరిసరాలను పరిశీలించి మరుగుదొడ్ల పారిశుద్ధ్యం పై ఆరా తీశారు. ఖైదీల ఫిర్యాదు బాక్సులు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. తదుపరి ఖైదీల కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జామీను తీసుకోవడానికి స్తోమత ఉందా లేదా న్యాయవాదులు ఉన్నారా లేరా అని అడిగి తెలుసుకున్నారు. సబ్ జైల్లో వసతులు ఎలా ఉన్నాయి ఆహారం ఏ విధంగా ఉంది ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులను ఏర్పాటు చేసుకోవడానికి స్తోమత లేని ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని ఖైదీలతో జడ్జి శ్యాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరిండెంట్ శ్రీనివాసరావు న్యాయవాది రామయ్య పారా లీగల్ వాలంటీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

పురాణ కాలక్షేప మండపంకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - బాపట్ల : సువర్చల సమేత ప్రభాత ఆంజనేయస్వామి వారి దేవాలయంలో జీర్ణోద్ధారణ కార్యక్రమంలో భాగంగా పురాణ కాలక్షేప మండపం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణపై సబ్ కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అనంతపురం - అమరావతి జాతీయ రహదారి (ఎన్ హెచ్ - 544 డి) విస్తరణలో భాగంగా బేస్తవారిపేటలో రోడ్డుకు ఇరువైపులా నష్టపోయిన బాధితులతో బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సమీక్ష నిర్వహించారు. బేస్తవారిపేట పట్టణంలో రోడ్డుకి ఇరువైపులా నష్టపోయే వారికి నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు మధ్యభాగం నుండి అటు 50 అడుగులు ఇటు 50 అడుగులు సమానంగా తీసుకోవాలని, గతంలో చాలా అవకతవకలు జరిగాయని ఒక ప్రక్క ఎక్కువ తీసుకుని మరొకపక్క తక్కువ తీసుకున్నారని వారు ఆరోపించారు. డ్రైనేజీ సక్రమంగా నిర్మించలేదని కరెంటు స్తంభాలు కొన్ని బయటకి కొన్ని లోపలికి ఏర్పాటు చేశారని, వాటిని సరి చేయాలని సబ్ కలెక్టర్ కు విన్నవించారు. ఇటీవల పట్టణంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో మాట్లాడవలసినదిగా ఆయన తెలిపారు. అతి త్వరలో పనులు ప్రారంభించాలని నేషనల్ హైవే అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహశీల్దార్ ఫర్వీన్, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భార్గవిని ఆశీర్వదించిన దామచర్ల

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల రాము శేష మ్మ దంపతులకు చెందిన కుమార్తె బిందు భార్గవి సంతనూతలపాడు లోనితన నివాసం వద్ద బుధవారం జరిగిన వివాహ వేడుకల కార్యక్రమనికి హాజరయ్యారు. నూతన వధువును బిందు భార్గవి ని ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య గురు స్వాములు చుండూరి సీతారామాంజనేయ ప్రసాద్‌లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆడకా స్వాములు మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు నిమ్మల పోతురాజు నల్లమోతు శ్రీనివాసరావు, మన్నం రంగనాయకమ్మ రావూల సుబ్బారావు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు మహిళ అధ్యక్షురాలు నార్నె మాధవి లత మద్దిరాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆడకా స్వాములు ఆళ్ల రవి ఆళ్ల సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు నిమ్మల పోతురాజు నల్లమోతు శ్రీనివాసరావు, మన్నం రంగనాయకమ్మ రావూల సుబ్బారావు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు మహిళ అధ్యక్షురాలు నార్నె మాధవి లత మద్దిరాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు కత్తి చంద్రయ్య శత జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా మొట్టమొదటి కలెక్ట్ అయినటువంటి కత్తి చంద్రయ్య గారి 100 సంవత్సరాల జయంతి వేడుకలు ఈనెల 16శుక్రవారం ఒంగోలు ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణంలో గల ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు నిర్వహిస్తున్నట్లు కత్తి చంద్రయ్య మనవరాలు అంగలకుర్తి నిహారిక పేర్కొన్నారు. స్థానిక ఎంసిఎ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ జయంతి వేడుకలకు ప్రకాశం జిల్లా మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మా గుంట శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల ఎంపీ బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ రిటైర్డ్ ఐపీఎస్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియ,ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో కత్తి చంద్రయ్య మనవడు సందీప్, అంగలకుర్తి కనిష్కా ఆనంద్ పాల్గొన్నారు.

తప్పుడు రిజిష్ట్రేషన్లతో జోగి రమేష్ అగ్రిగోల్డ్ ఆస్తులు స్వాహా

- పీసీ యాక్ట్ కింద కేసులు నమోదు
- వీఆర్వో లాగిన్ లోకి అక్రమంగా వెళ్లి సర్వే నెంబర్లను తారుమారు
- బీసీ కార్డును అడ్డం పెట్టుకోవాలని చూడటం హేయమైన చర్య
- టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని

విశాలాంధ్ర-ఒంగోలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జోగి రమేష్ కుటుంబసభ్యులు చేసిన అక్రమాలు పుట్టలో నుంచి పాములు బయటకు వచ్చినట్లు ఒక్కోటి బయటకు వస్తున్నాయని టీడీపీ జిలా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలబడతామని 2019కి ముందు ఊరూరా తిరిగి ఎన్నికల ప్రచారంలో చెప్పిన వైసీపీ నేతలు అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ భూములను స్వాహా చేశారన్నారు. అగ్రిగోల్డ్ భూముల అన్యాక్రాంతంపై అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదుపై పోలీసు అధికారులు సుదీర్ఘ విచారణ తర్వాత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విజయవాడ రూరల్ లోని అంబాపురం గ్రామంలో అగ్రిగోల్డ్ కు ఉన్న భూములు ఈడీ ఎటాచ్మెంట్లో ఉన్నాయి. జీవో నెం.117, తేదీ:14.08.2018 జీవో నెంబర్:133, 2019 అక్టోబర్ 17న స్పష్టంగా ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. విజయవాడ రూరల్లోని అంబాపురం గ్రామంలో సీఐడి ఎటాచ్మెంట్లో ఉన్న భూమిని జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్, రమేష్ బాబాయ్ జోగి వెంకటేశ్వరరావు పేర్ల మీద సర్వే నెం.88లోని 2160 చ.గ. భూమిని కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు చేసిన భూమి రికార్డులు తారుమారు చేసి సర్వే నెంబరు కూడా మార్చేశారన్నారు. సర్వే నెం.88లోని భూమిని కొని దానిని సర్వే నెం.87లోకి మార్చాలంటూ జోగి రమేష్ కుమారుడు రాజీవ్, వెంకటేశ్వరరావులు 29.04.2023న స్వీయ దిద్దుబాటు దస్తావేజులంటూ దరఖాస్తు చేసుకుని రికార్డులు కూడా మార్పించుకున్నారన్నారు. ఆ భూమిని 2023 మే 31న పడిగిపాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు విక్రయించడం జరిగిందన్నారు.ఈ భూమి వ్యవహారంలో అడుగడుగునా జోగి రమేష్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడన్నారు. .గ్రామ సర్వేయర్ దేదీప్య ఎటువంటి సర్వే నిర్వహించకముందే సర్వే చేసినట్లు రికార్డులు కూడా ఆమె లాగిన్ ద్వారానే అప్లోడ్ చేసి సర్వే పూర్తి చేసినట్లు రికార్డులు సృష్టించారన్నారు. సర్వే సమయంలో సరిహద్దు దారులైన అద్దేపల్లి కిరణ్, రాంబాబులకు నోటీసులు ఇచ్చి వాళ్లు కూడా నిర్ధారించినట్లు చెప్పారు. వాస్తవానికి వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వలేదు. వారు నిర్ధారించలేదు, వారికి ఆ సర్వే నెంబర్ లో భూమి కూడా లేదన్నారు. ఈ విధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడి అగ్రిగోల్డ్ భూములను దక్కించుకోవడంతోపాటు సర్వే నెంబర్లు మార్చి విక్రయించారన్నారు. ఈ అక్రమాలపై అగ్రిగోల్డ్ సంస్థ ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు దర్యాప్తు జరిపి జోగి రాజీవ్‌ను అదుపులోకి తీసుకోవడం జరిగింది అంతే తప్పా దీని పై ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని తెలియజేస్తూ బీసీల మీద దాడులు వైయస్సార్ జమానాలో అచ్చెన్నాయుడు దగ్గరనుంచి మాచర్లలో తోట చంద్రయ్య దాకా బీసీ లపై దౌర్జన్యాలు చేసింది వైసీపీ అని చివరకు చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద చొక్కా ఊడ తీసి జులూమ్ ప్రదర్శించిన చరిత్ర నీది అని, బీసీలకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం, బీసీలపై దౌర్జన్యాలు చేసిన పార్టీ వైఎస్ఆర్ పార్టీ అని దీనిని ప్రజలు గుర్తించారు కాబట్టే మిమ్మల్ని 11 సీట్లతో పరిమితం చేశారని, దుర్మార్గంగా ఎవరు వ్యవహరించిన వారి మీద చట్టపరమైన చర్యలు ఉంటాయని చట్టం తన పని తాను చేసుకుపో తుందని ఆయన తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ భూముల్లో నిషేధ బోర్డులు దారుణం

-తాళ్లూరు రెవెన్యూ అధికారుల కుల వివక్షపై జేసీకి ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం

-ఫొటోలతో సహా నివేదిక ఇవ్వాలని తహసీల్దారుకు జేసీ గోపాలకృష్ణ ఆదేశం

విశాలాంధ్ర-ఒంగోలు: తాళ్లూరు మండలం చింతలపాలెంలోని వైసీపీ నాయకులు భూస్వాములు ఆక్రమించుకున్న వాగు పోరంబోకు భూమికి కాపలాగా ఉన్న రెవెన్యూ అధికారులు, ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకుంటున్న భూముల్లో ప్రవేశం నిషిద్ధం అని హెచ్చరిక బోర్డులు పెట్టారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణకు ఫిర్యాదు చేశారు. బుధవారం నాగేంద్ర చింతలపాలెం మాల, మాదిగ, ఎరుకల కులస్తులతో కలిసి జాయింట్ కలెక్టర్ ను ఆయన ఛాంబర్లో కలిశారు. చింతలపాలెంలో సుమారు 70 ఎగరాల వాగు పోరంబోకు భూముల్లో 60 ఎకరాలను సొంత భూములున్న కమ్మ రైతులు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని, 14 కుటుంబాల మాల మాదిగ ఎరుకుల కులాల వ్యక్తులు 10 ఎకరాల భూమి ఆక్రమించి పంటలు పండించుకుంటున్నారని నాగేంద్ర తెలిపారు. నిజానికి కమ్మ రైతుల సాగు చేసుకుంటున్న 60 ఎకరాల భూమి కూడా మొదట ఎస్సీ ఎస్టీలు తరతరాల నుండి రాయి రప్ప ఏరి బాగు చేసిన భూమేనన్నారు. 2021లో చింతలపాలెం గ్రామానికి చెందిన లేళ్ల బ్రహ్మయ్య తదితరులు ఈ భూముల్ని ఎస్సీ ఎస్టీల నుండి దౌర్జన్యంగా లాక్కున్నారని, ఈ క్రమంలో ఎస్సీ ఎస్టీలపై దాడి చేశారని, కమ్మ కుల నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదయిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు 10 ఎకరాలు మాత్రమే మిగిలిందని, ఆ 10 ఎకరాల్లో కూడా ఎస్సీ ఎస్టీలను లేకుండా చెయ్యాలని ఆ భూముల చుట్టుపక్కల కమ్మ రైతులు కుట్ర పన్నారన్నారు. ఇందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎడ్ల మల్లయ్య జూన్ 14న ఎస్సీ ఎస్టీలు సాగు చేసిన సజ్జ పంటను ట్రాక్టర్ తో తొక్కించి ధ్వంసం చేశారని, అడ్డుపడిన ఎస్సీ ఎస్టీలపై దౌర్జన్యం చేశారని, కులం పేరుతో తిట్టి అవమానించారని నాగేంద్ర జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఈ భూములు ప్రభుత్వానికి చెందినవి కావడంతో జూన్ 21న జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారని, జిల్లా కలెక్టర్ ఒంగోలు ఆర్డీఓను భూములను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎస్సీ ఎస్టీల పట్ల కుల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందనేందుకు చింతలపాలెం ఆక్రమిత భూములపై రెవెన్యూ అధికారులు వ్యవహరించిన తీరు తాజా ఉదాహరణ అన్నారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ వెంటనే తాళ్లూరు తాసిల్దార్ సింగారావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అభ్యంతరం లేని పోరంబోకు భూమి అయితే ఇరు వర్గాల మధ్య నెలకొన్న సమస్యను పరిష్కరించాలని, అభ్యంతరం ఉన్న ప్రభుత్వ భూమి అయితే ఇరువర్గాల భూముల ముందు హెచ్చరిక బోర్డులు పెట్టాలని, వారం రోజుల్లో ఫోటోలతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ని కలిసిన వారిలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సృజన్ మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, బాధితులు ఇట్టా రూతమ్మ, ఇట్టా కోటేశ్వరరావు, బూదాల యేసమ్మ, వేము బాలమ్మ, చెరుకూరి నాగ రత్తాలు, జగన్నాథం రామచంద్రయ్య, జగన్నాథం వెంకట స్వామి తదితరులు ఉన్నారు.

బేస్తవారిపేటలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



విశాలాంధ్ర-బేస్తవారిపేట : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ఎంఈఓ లు కే. కాశయ్య, సీవీ రమణారెడ్డి, ఈఓఆర్డీ రామాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు సీఐలు బాధ్యతలు స్వీకరణ





విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని అర్బన్ సీఐగా కే సురేష్,గిద్దలూరు రూరల్ సీఐగా జె రామకోటయ్యలు బుధవారం బాధ్యతలు చేపట్టారు.వారికి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి పరిచ య కార్యక్రమం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇనిస్పెక్టర్లను రాజకీయ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థుల భారీ జాతీయ జెండా ప్రదర్శన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును మండల ప్రజలందరూ జాతీయ జెండాలను విరివిగా కొనుగోలు చేశారు.గురువారం జరగబోయే స్వాతంత్ర దినోత్సవానికి ముందస్తుగా భారీ ఏర్పాట్లు అధికారులు చేశారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించేందుకు ఆయా కార్యాలయ సిబ్బంది సమాయత్తం అవుతున్నారు.బుధవారం పొన్నపల్లి గీతం కళాశాలకు చెందిన విద్యార్థులు 75 మీటర్ల జాతీయ పతాకాన్ని భారీ ర్యాలీగా పురవీధులలో ప్రదర్శన చేశారు. కళాశాల బోధన బోధనేత సిబ్బంది, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి రాంపల్లి జగన్నాథశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై చర్యలు

- రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ హెచ్చరిక

విశాలాంధ్ర - రేపల్లె : చుండూరు మండలంలో జరిగిన ఒక సంఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఆ వీడియో కొందరు స్నేహితుల వ్యక్తిగత గొడవ అయినప్పటికి దానిని కావాలనే కొందరు రాజకీయ రంగు పూస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బాపట్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఎఫ్.ఐ.ఆర్ కట్టి ఏడుగురు నిందితులను చిన్నపరిమి గ్రామంలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.సోషల్ మీడియాలో ఇటువంటి అసత్య ప్రచారాలు చేయడం చట్ట రీత్యా నేరం,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని డిఎస్పీ హెచ్చరించారు.

నూతన ఎస్సైని కలసిన బొమ్మిడి రామకృష్ణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కందుల తిరుపతిరావును బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు, కోస్టల్ మెరైన్ బోటు అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు బొమ్మిడి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సైకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అలాగే అసాంఘిక కార్యకలాపాల కట్టడికి కృషి చేయాలని ఎస్సై తిరుపతిరావును బొమ్మిడి రామకృష్ణ కోరారు.ఎస్సైను సత్కరించిన వారిలో టీడీపీ కార్యకర్తలు ఖాదర్ బాబు,ఇమ్రాన్ ఖాన్,తుమ్మా రమేష్‌లు ఉన్నారు.

పింగళిది ఘనకీర్తి : కజోడ్ మాల్ మీనా

విశాలాంధ్ర - బాపట్ల : తెలుగువారి గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టిన వారు పింగళి వెంకయ్యని బాపట్ల రైల్వే సూపరిడెంట్ మాల్ మీనా అన్నారు.బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల పింగళి వెంకయ్యకు నివాళులర్పించారు. దేశం మనగడకు మూలమైన తివరణ పతాకాన్ని అందించారన్నారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,ఏవీ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యడ్ల సత్యవతి,ఉపాధ్యాయులు నాగేశ్వరరావు,దుర్గ, సుకన్య,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఇంటింటిపై జాతీయ జెండా ఎగుర వేసే కార్యక్రమం జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. తిరంగా యాత్ర కార్యక్రమాలు అన్ని ప్రాంతాలలో నిర్వహించాలని చెప్పారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు.జాతీయ జెండాతో సెల్ఫీ ఫోటోలను తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు.ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు.ప్రజలలో జాతీయ భావాన్ని నింపాలన్నారు.ప్రభుత్వ కార్యాలన్నింటిలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు జరపాలన్నారు. స్థానిక సంస్థల్లోనూ స్వాతంత్ర వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమాల నిర్వహణపై విస్తృత ప్రచారం, ప్రదర్శన నిర్వహించాలన్నారు.ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు.వాహనాలకు సైతం జాతీయ పతాకాలను తగిలించుకొని నగరం, పట్టణాలలో ప్రదర్శనలు చేసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా నుంచి కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జాతీయ జెండాను చేతబూని ఫోటోలు తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్సైట్లో అప్లోడ్ చేశారు.జిల్లా ప్రజలంతా ఇదే మాదిరిగా జాతీయ జెండాతో సెల్ఫీలు తీసుకుని వైబ్‌సైట్‌లో పంపాలని కోరారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

- కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఇన్‌స్పైర్ అవార్డులకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డులకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలని కలెక్టర్ చెప్పారు.విద్యార్థులు వినూత్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేయాలని ఆయన సూచించారు.విద్యార్థులు ఆవిష్కరించే నూతన ప్రయోగాలను అవార్డుల వెబ్ సైట్‌లో నమోదు చేయాలన్నారు.సెప్టెంబర్ 15వ తేదీ వరకు విద్యార్థులు తమ ప్రయోగాల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయవచ్చన్నారు. జాతీయస్థాయిలో ప్రయోగాలు ఎంపికైన విద్యార్థులకు రూ.10,000 నగదు బహుమతి ఉంటుందన్నారు.2022వ సంవత్సరంలో బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం నుంచి ఒక విద్యార్థి ఎంపికై బహుమతి పొందినట్లు తెలిపారు.ఇలాంటి వినూత్నమైన ప్రయోగాలు విస్తృతంగా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,జిల్లా ఇన్‌ఛార్జి డీఈఓ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీవో జి.రవీందర్, జిల్లా సైన్స్ అధికారి ఎండి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- జై భీమ్‌రావ్ భారత పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వ భూములను కబ్జా చేసి అనధికారిక లేఅవుట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వేలకోట్ల రూపాయలు ఘడిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి బాబుల్ రెడ్డిపై విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య డిమాండ్ చేశారు. జాతీయ రహదారి స్థలాన్ని కబ్జా చేసి వెంచర్ వేయడానికి అనుమతులు తీసుకోకుండ లేకుండా 1 సెంటు భూమి లక్షల రూపాయలకి అమ్ముతున్నాడని ఆరోపించారు.జై భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్లపాలెం మండలం,బాపట్ల మండలంలో బాబుల్ రెడ్డి ప్రభుత్వ భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు ఇతనికి బాపట్ల ఎమ్మార్వో ఆఫీసులో ఉన్న కొంతమంది అధికారులు ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నవో సర్వే నెంబర్‌తో సహా బాబుల్ రెడ్డి అనే వ్యక్తికి సమాచారం ఇస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని రానివ్వకుండా ప్రభుత్వ అధికారులే గండి కొడుతున్నారని కోటయ్య ఆరోపణ చేశారు.ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న బాబుల్ రెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని జై భీమ్ రావ్ భారత పార్టీ తరపున కోరారు.కోటయ్యతొ పాటు కొచ్చర్ల వినయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరులో జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర - మార్టూరు : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్టూరులో 200 అడుగుల పొడవైన జాతీయ జెండాతో శ్రీహర్షిణి పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.జెండాని పైకెత్తుకొని ప్రధాన రహదారిలో నినాదాలు చేస్తూ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన దేశభక్తి నాయకులకు అందరికి జోహార్లు అర్పించారు.పిల్లలు విద్యార్థి దశ నుంచే దేశభక్తిని కలిగి ఉండాలని,ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - అద్దంకి : 78 ఏళ్ల స్వాతంత్ర్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని,ప్రపంచ పటంలో భారతదేశానికి ఒక ప్రత్యేకతను చాటుకున్న ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశ ప్రజలందరూ ఆనందంగా పండుగలాగా జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు. ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితమే ప్రస్తుతం మనం స్వేచ్ఛగా బ్రతకడానికి కారణమన్నారు.అనేక మంది మేధావులు దేశ ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారన్నారు.భారతదేశం మానవ జాతి ఆవిర్భావ వికాసాలకు,ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక తాత్విక చింతనకు,ఉన్నతమైన నాగరికతకు,సాంప్రదాయాలకు పుట్టినిల్లని,భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రనూ ఆదర్శాలనూ,నేటి తరానికి తెలియజేయాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు సారధ్యంలో కొనసాగుతుందని తెలిపారు.రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి బాటలో సంక్షేమ అభివృద్ధి దిశగా పరిపాలన కొనసాగిస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

ముగిసిన సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మండలంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు, రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది.మండల పరిషత్ ఇన్చార్జ్ అధికారి మల్లికార్జున రావు పర్యవేక్షణలో శిక్షణ తరగతులు నిర్వహించారు. గ్రామపంచాయతీలు అభివృద్ధిపై పరిపాలనపై పట్టు ఉండే విధంగా సంబంధిత గ్రామ సర్పంచులు,కార్యదర్శులు,పని చేయాలని గ్రామపంచాయతీలు బలోపేతం కావడానికి తీసుకోవలసిన చర్యలు అందుకు సంబంధించిన సూచనలు సలహాలు ఈ మూడు రోజులు శిక్షణా కార్యక్రమంలో సర్పంచ్లకు గ్రామ కార్యదర్శులకు దశ దిశ నిర్దేశిస్తూ శిక్షణ తరగతులు ముగిశాయి.